# Prime Minister Shri Narendra Modi and President of the Republic of Seychelles H.E. Wavel Ramkalawan jointly inaugurate a range of Development Assistance Projects at India-Seychelles High Level Virtual Event (April 8, 2021)

April 08, 2021

---

# భారత్-సీషెల్స్ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో పలు అభివృద్ధి సహాయ ప్రాజెక్టులను ఉమ్మడిగా ప్రారంభించిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు రిపబ్లిక్ ఆఫ్ సీషెల్స్ అధ్యక్షుడు గౌరవనీయ వావెల్ రామ్‌కలావన్ (ఏప్రిల్ 8, 2021)

ఏప్రిల్ 08, 2021

సీషెల్స్ అధ్యక్షుడు గౌరవనీయ వావెల్ రామ్‌కలావన్‌తో నేడు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీషెల్స్‌కు భారత్ నిధుల సాయం ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి సహాయ ప్రాజెక్టుల ఉమ్మడి ఇ-ప్రారంభోత్సవం అలాగే సీషెల్స్ కోస్ట్ గార్డ్ వినియోగం కోసం భారత్ సరఫరా చేసిన వేగవంతమైన గస్తీ నౌకను అందజేయడం కోసం ఈ వర్చువల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ వర్చువల్ కార్యక్రమం సందర్భంగా, ప్రధాన మంత్రి మోదీ మరియు అధ్యక్షుడు రామ్‌కలావన్ సీషెల్స్‌లోని కొత్త మెజిస్ట్రేట్స్ కోర్టు భవనాన్ని ఉమ్మడిగా ప్రారంభించారు. ఈ భవనం సీషెల్స్‌లో భారత్ సహాయంతో నిర్మించిన మొట్టమొదటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు అలాగే భారత ప్రభుత్వం నుంచి 3.5 మిలియన్ డాలర్ల గ్రాంట్ సహాయంతో దీన్ని పూర్తి చేశారు. సీషెల్స్ రాజధాని నగరం విక్టోరియా నడిబొడ్డున ఉన్న ఈ భవనం, ఆధునిక డిజైన్‌తో అలాగే అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో నిర్మితమైంది. ఈ మెజిస్ట్రేట్స్ కోర్టు సీషెల్స్ న్యాయ వ్యవస్థలో సామర్థ్యాన్ని ఇతోధికంగా పెంచనుంది అలాగే ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారానికి చిరస్మరణీయమైన గుర్తుగా మారనుంది.

ఈ వర్చువల్ కార్యక్రమం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 48.9 మీటర్లకు పైగా పొడవైన వేగవంతమైన గస్తీ నౌక (ఎఫ్‌పీవీ)ని కూడా సీషెల్స్ అధ్యక్షుడికి అందజేశారు. కోల్‌కతాకు చెందిన మెస్సర్స్ జీఆర్ఎస్ఈ రూ.100

కోట్ల వ్యయంతో తయారుచేసిన ఈ ఎఫ్‌పీవీని, సీషెల్స్ తన సముద్ర గస్తీ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి తక్షణ అవసరాలను తీర్చుకోవడం కోసం భారత్ గ్రాంట్ సహాయం కింద సీషెల్స్‌కు బహుమతిగా అందించారు. ఈ అధునాతన మరియు అత్యాధునిక నౌక సీషెల్స్ తన విశాలమైన సముద్ర ప్రాంతాన్ని పరిరక్షించుకోవడానికి సమర్థవంతగా గస్తీ నిర్వహించడంలో సీషెల్స్ కోస్ట్ గార్డ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనుంది అలాగే సముద్ర దొంగలు, డ్రగ్స్ మరియు ఆయుధాల స్మగ్లింగ్ మరియు సీషెల్స్ జలాల్లో అక్రమ చేపల వేట వంటి ముప్పులను ఎదుర్కోవడంలో తోడ్పాటు అందించనుంది. భారత్ మరియు సీషెల్స్ మధ్య మారిటైమ్ భద్రతలో కాలపరీక్షను తట్టుకొని నిలబడిన మరియు విస్తృత స్థాయి సహకారానికి అలాగే సీషెల్స్‌కు ఒక నమ్మమైన మరియు ప్రాధాన్య భద్రత భాగస్వామిగా భారత్ పోషిస్తున్న పాత్రకు అనుగుణంగానే ఈ వెసల్‌ను సరఫరా చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం సందర్భంగా, ప్రధాన మంత్రి మరియు సీషెల్స్ అధ్యక్షుడు సీషెల్స్ రోమైన్‌విలే దీవుల్లో భారతీయ గ్రాంట్ సహాయంతో నిర్మించిన 1 మెగావాట్ సామర్థ్యం గల నేలపై నిర్మించిన సౌర విద్యుత్ ప్లాంట్‌ను కూడా ఉమ్మడిగా ఇ-ప్రారంభోత్సవం చేశారు. సీషెల్స్‌లో పది (10) భారతీయ అత్యంత ప్రభావిత సామాజిక అభివృద్ధి ప్రాజెక్టుల (హెచ్ఐసీడీపీలు)ను కూడా ఇరువురు ప్రముఖులు ఇ-ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మోదీ మాట్లాడుతూ, సీషెల్స్‌తో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి ప్రజా సంబంధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో అభివృద్ధి భాగస్వామ్యం యొక్క ప్రాధాన్యతను ఉద్ఘాటించారు. అధునిక డిజైన్ మరియు అధునాతన సదుపాయాలతో నిర్మించిన కొత్త మెజిస్ట్రేట్స్ కోర్టు సీషెల్స్ ప్రజలకు న్యాయ సేవలను సరైన విధంగా అందించడంలో తగిన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. వేగవంతమైన గస్తీ నౌకను సీషెల్స్‌కు బహుమతిగా ఇవ్వడం అనేది సీషెల్స్ తన మారిటైమ్ ప్రాంతాన్ని పరిరక్షించుకోవడం అలాగే గస్తీ కాయడంలో సొంత సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి భారత్ చూపుతున్న నిబద్ధతను చాటిచెబుతోందని ప్రధాని చెప్పారు.

ఇరు దేశాల మధ్య బలమైన మరియు సన్నిహిత సంబంధాలకు ప్రతీకగా సీషెల్స్ భద్రత మరియు అభివృద్ధి అవసరాలను తీర్చడంలో భారత్ అందిస్తున్న నిరంతర తోడ్పాటుకు అధ్యక్షుడు వావెల్ రామ్‌కలావన్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతను తెలియజేశారు.

కొత్త మెజిస్ట్రేట్స్ కోర్టు భవనం ఇ-ప్రారంభోత్సవం, 1 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంట్, హెచ్ఐసీడీపీలు మరియు ఎఫ్‌పీవీని అందజేయడం అనేవి సీషెల్స్‌కు దీర్ఘకాల మరియు నమ్మకమైన భాగస్వామిగా భారత్ పోషిస్తున్న స్థిరమైన పాత్రను అలాగే ద్వైపాక్షిక సంబంధాన్ని విస్తృతం చేసుకునే దిశగా తన నిబద్ధతకు తార్కాణంగా నిలుస్తోంది.

ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన సహకార ప్రాజెక్టులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యొక్క విజన్ అయిన 'సాగర్ – ఈ ప్రాంతంలో అందరికీ భద్రత మరియు అభివృద్ధి'కి అనుగుణంగా ఉన్నాయి.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 08, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.